**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

**తేది : 05 సెప్టెంబర్, 2022.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **- జె.జయరాం, ఆఫీసు కార్యదర్శి**

**విషయం : ఏలూరు జిల్లా దెందులూరు మండలం దోసపాడు గ్రామం అన్యాక్రాంతమైన దళితుల భూమి భూస్వాముల నుండి ఇప్పించాలని కోరుతూ...**

**అయ్యా!**

ఏలూరు జిల్లా దెందులూరు మండలం దోసపాడు గ్రామంలో 1000 దళిత కుటుంబాలు నివసిస్తున్నారు. 1975లో ప్రభుత్వం డి.ఫారం పట్టాలు ఇచ్చింది. ఆనాటి నుండి గ్రామ దళిత పేదలు వరి సాగుచేసుకుంటున్నారు.

1990-2000 సంవత్సర కాలంలో కొల్లేరు ఆపరేషన్ పేరుతో పేదలను ఖాళీ చేయించి ఆ భూముల్లో కొందరు పెత్తందారులు స్వాధీనం చేసుకున్నారు. చేపలు, రొయ్యల చెరువులు తవ్వి అక్రమంగా అనుభవిస్తున్నారు. దోసపాడు గ్రామంలో కూడా సుమారు 215.34 ఎకరాలు (సర్వే నెంబర్: 208, 213, 2014, 2016, 225, 226, 227, 231, 232) భూస్వాములు వరిసాగు చేసుకుంటున్న దళితుల భూమిని ఆక్రమించారు. ఆనాటి నుండి ప్రభుత్వానికి, రెవెన్యూ డిపార్టుమెంటుకు ఎన్ని విజ్ఞప్తులు చేసినా పట్టించుకోలేదు. చివరకు పేదలందరూ లోకాయుక్తను ఆశ్రయించగా 2015లో దళితుల పక్షాన తీర్పు (నెం.1025- 997/ 2015/ బి1/ సి.వో.కె/2) వచ్చింది. అయినప్పటికీ పేద దళితులకు ఆ భూమి దఖలు పడలేదు. నేటికీ పోరాడుతూనే ఉన్నారు. కోర్టు తీర్పు పేదల పక్షాన ఉన్నప్పటికీ పోలీసులు మాత్రం పేదలకు రక్షణ కల్పించకుండా భూస్వాములకు వంతపాడుతున్నారు.

కావున మీరు స్వయంగా జోక్యం చేసుకొని భూస్వాములు అన్యాక్రాంతం చేసిన దళితుల భూమి వారికి తిరిగి ఇప్పించి న్యాయం చేయాల్సిందిగా కోరుతున్నాను.

అభివందనములతో...

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి